ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

MINISTRY OF FOOD PROCESSING INDUSTRIES
GOVERNMENT OF INDIA



శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు
గౌ. ముఖ్యమంత్రి వర్యులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శ్రీ కురసాల కన్నబాబు గారు
గౌ. మంత్రివర్యులు
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రధానమంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (PM-FME)



# నేపధ్యం

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆహార శుద్ధీ రంగం చాలా అసంఘటితంగా ఉంది. దాదాపు 25,00,000 నమోదుకాని మరియు అనధికార ఆహార పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో దాదాపు 66% శాతం పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా వాటిలో 80% కుటుంబ ఆధారిత పరిశ్రమలు ఎన్నోఏళ్ళుగా ఈ అసంఘటిత ఆహార శుద్ధీ పరిశ్రమ అనేక సవాళ్ళు ఎదుర్కొంటోంది. ఈ సవాళ్ళు పరిశ్రమ ఎదుగుదల మరియు పని తీరుపై ఎంతో దుష్ప్రభావం చూపిస్తోంది. కావున ఈ చిన్న ఆహార తయారి పరిశ్రమలకు నైపుణ్యశిక్షణ, వ్యవస్థాపకత, సాంకేతికత, వర్తకం మొదలగు రంగాలలో విస్తృతమైన చేయూత అవసరం, ఈ నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర పధకాన్ని ప్రవేశపెట్టింది. ఇటువంటి పరిశ్రమలకు కావలసిన ఉమ్మడి మౌలిక సదుపాయాలు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ సౌకర్యం ఈ పథకం కూడా క్రింద కల్పించబడుతుంది.


## ఉద్దేశ్యాలు

- సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు రుణ సదుపాయాల కల్పన
- పరిశ్రమల సామర్ధ్యం అభివృద్ధి మరియు దానికి కావలసిన సాంకేతిక తోడ్పాటు
- ఆహార శుద్ధి రంగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడం
- ఉత్పత్తుల మార్కెటింగ్‌లో మరియు బ్రాండింగ్‌లో తోడ్పాటు
- సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన

## ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ODOP)

*PMFME* ప్రాజెక్ట్ ద్వారా సులభతరమైన ముడి సరుకు సేకరణ, ఉమ్మడి మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పించే ఉద్దేశ్యంతో, ఒక జిల్లాలో ఒక ఉత్పత్తి ( ప్రక్క పట్టికలో ఉన్న విధంగా ) ఆధారిత సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం "ఒక జిల్లా - ఒక ఉత్పత్తి" (ODOP) విధానాన్ని అనుసరిస్తోంది. కావున నూతనంగా ప్రారంభించబోవు సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు ODOP విధానానికి లోబడి వుండాలి. అయితే ఇప్పటికే వున్న సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు ఈ నిబంధన వర్తించదు.

## ODOP MAP



| జిల్లా | ఉత్పత్తి |
|---|---|
| శ్రీకాకుళం | జీడి |
| విజయనగరం | మామిడి |
| విశాఖపట్టణం | చెఱకు |
| తూర్పు గోదావరి | కొబ్బరి |
| పశ్చిమ గోదావరి | ఆక్వా |
| క్రిష్ణా | మామిడి |
| గుంటూరు | సుగంధ ద్రవ్యాలు ( కారం & పసుపు ) |
| ప్రకాశం | సుగంధ ద్రవ్యాలు ( కారం & పసుపు ) |
| నెల్లూరు | నిమ్మజాతి |
| చిత్తూరు | టమాటా |
| కడప | అరటి |
| అనంతపురం | వేరుశనగ |
| కర్నూలు | ఉల్లి |

## వ్యక్తిగత పరిశ్రమలు



### సహాయం :

- ప్రాజెక్టు వ్యయంలో 35% శాతం వరకు ఋణ అనుసంధాన రాయితీ (గరిష్ట పరిమితి 10లక్షలు)

### అర్హత :

- కనీస విద్యార్హత 8వ తరగతి, కనీస వయోపరిమితి 18 సం॥లు.
- ప్రస్తుతం వ్యాపారంలో కొనసాగుతున్న అన్ని సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు అర్హులు.
- నూతనంగా ఈ రంగంలో వ్యాపారం ప్రారంభించాలనుకున్నవారు, క్రింద పట్టికలో (ODOP) వున్న విధంగా ప్రభుత్వం నిర్ణయించిన ఉత్పత్తులలో మాత్రమే ఈ ప్రయోజనానికి అర్హులు.
- పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు 10 మందికి మించరాదు, రిజిష్టర్డు సంస్థలు అనర్హులు.
- ప్రాజెక్ట్ వ్యయంలో 10% శాతం వాటా వరకు, సంస్థ పెట్టుబడి పెట్టగలిగే ఆర్థిక సామర్ధ్యం కలిగి వుండాలి

## రైతు తయారీదారుల / సహకార సంఘాలు




### సహాయం :

- ప్రాజెక్టు వ్యయంలో 35% శాతం వరకు ఋణ అనుసంధాన రాయితీ (గరిష్ట పరిమితి సందర్భానుసారంగా సిఫార్సు చేయబడుతుంది)
- నైపుణ్యశిక్షణ యందు తోడ్పాటు

### అర్హత :

- పరిశ్రమ ప్రస్తుతం సంవత్సరానికి కోటి రూపాయల టర్నోవరు చేస్తూ ఉండి ఉండాలి.
- ప్రతిపాదించబడ్డ ప్రాజెక్టు వ్యయం ప్రస్తుత టర్నోవరుకంటే ఎక్కువ ఉండరాదు.
- మూలధనం కొరకు లబ్ధిదారుల చెంత ప్రాజెక్టు వ్యయంలో (మార్జిన్ మనీని కలుపుకొని) 10% శాతం వాటాను చెల్లించగలిగే ఆర్థిక సామర్ధ్యం కలిగి ఉండాలి (దీనికి సరిపడా రాష్ట్రప్రభుత్వం మంజూరు లేదా అంతర్గత వనరులు కలిగి ఉండాలి.)

## స్వయం సహాయక బృందాలు



### సహాయం :

- ఆహార శుద్ధి రంగంలో ఉన్న స్వయం సహాయక సభ్యురాళ్ళకు, సమాఖ్య స్థాయిలో మూలధనం మరియు ఉపకరణాల కొనుగోలుకై 40,000/- విత్తన మూలధన రుణం ఇవ్వబడుతుంది.
- నిర్దేశిత ఆహార ఉత్పత్తి శుద్ధిలో అనుభవం కలిగిన స్వయం సహాయక సభ్యురాళ్ళకు / సంఘాలకు / సమాఖ్యలకు, ప్రాజెక్టు వ్యయంలో 35% శాతం, రుణ అనుసంధాన రాయితీ. ( సభ్యురాళ్ళకు గరిష్ట పరిమితి 10 లక్షలు, మిగిలినవారికి సందర్భానుసారంగా సిఫార్సు చేయబడుతుంది.)

### అర్హత :

- విత్తన మూలధన రుణం కేవలం మూలధనం మరియు ఉపకరణాల కొనుగోలుకు మాత్రమే వినియోగించవలెను.
- ప్రాజెక్టు వ్యయంలో 10% శాతం మూలధనములో మరియు మార్జిన్ మనీలో 20% శాతం వరకు సమానమైన వాటా స్వయం సహాయ బృందాల సమాఖ్య మూలధనంగా కలిగి ఉండాలి.
- నిర్దేశిత ఉత్పత్తి శుద్ధిలో సభ్యురాలికి / సంఘానికి కనీసం 3సంవత్సరాల అనుభవం ఉండాలి.

### ఎంపిక ప్రక్రియ :

1. మొదటిగా ఈ పథకం ప్రయోజనం పొందగోరు సంస్థలకై జిల్లా స్థాయిలో ధరఖాస్తులు ఆహ్వానించబడతాయి.
2. అందుకున్న ధరఖాస్తు రిసోర్స్ పర్సన్‌లు స్థల ధృవీకరణ, సామర్ధ్యం అంచనాల కోసం అధ్యయనం చేసి ఒక విస్తృతమైన నివేదికను జిల్లా స్థాయి కమిటీకీ సమర్పించడం జరుగుతుంది.
3. పైన పేర్కొన్న నివేదిక ఆధారంగా జిల్లాస్థాయి కమిటీ ఆమోదించిన దరఖాస్తులు సంబంధిత ప్రాజెక్టు అధికారులకు పంపబడుతుంది.
4. సంబంధిత ప్రాజెక్టు అధికారి, బ్యాంకు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో రుణ సదుపాయ కల్పన చేయడం జరుగుతుంది.

## మీ జిల్లా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (ఎ.పి.ఎఫ్.పి.ఎస్.) వివరములు

| సం. | జిల్లా | హోదా | ఫోన్ నెంబర్ |
|---|---|---|---|
| 1 | Srikakulam | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087035 |
| 2 | Vizianagaram | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086762 |
| 3 | Vishakapatnam | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087039 |
| 4 | East Godavari | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087041 |
| 5 | West Godavari | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086771 |
| 6 | Krishna | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087045 |
| 7 | Guntur | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086776 |
| 8 | Prakasam | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087049 |
| 9 | SPSR Nellore | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087051 |
| 10 | Chittoor | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086784 |
| 11 | YSR Kadapa. | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086788 |
| 12 | Kurnool | **Executive Director - APFPS** /Deputy Director - Horticulture/PD, APMIP | 7995087059 |
| 13 | Ananthapur | **Executive Director - APFPS** / Deputy Director - Horticulture | 7995086792 |

**మరిన్ని వివరముల కొరకు**

**మా హెల్ప్‌లైన్ నెంబర్ - 95 13 73 63 73 సంప్రదించగలరు.**

మా వెబ్‌సైట్ : www.apfps.com/pm-fme

